## కథ

# థాంక్యూ నేస్తం

**రాఘవి**

"ఎక్స్‌క్యూజ్‌మీ" అన్న పిలుపుతో పుస్తకం చదువుతున్న ఆ యువతి తలెత్తి చూసింది. ఎదురుగా స్ఫురద్రూపి అయిన యువకుడు అడ్డంగా బెర్త్‌ని ఆనుకుని ఉన్న ఆమె కాళ్ళవైపు చూస్తుండడంతో చటుక్కున తన కాళ్ళని వెనక్కి తీసుకుందామె. ఆ యువకుడు ఆమెకు ఎదురుగా ఉన్న తన సీట్లో సెటిలయ్యాడు.

ఆ ట్రైన్ అప్పటికి సికింద్రాబాద్ స్టేషన్ నుండి బయల్దేరి పావుగంట దాటింది. అంతవరకూ అతడు ప్రక్క కంపార్ట్‌మెంట్‌లో ఉన్న తన కొలీగ్‌తో కబుర్లాడి వచ్చాడు.

తన రాకతో ఆమె అనీజీగా ఫీలవడం పసిగట్టాడతడు.

మీన నేత్రాలు..సంపంగి నాసిక..పలుచని గులాబి అధరాలు..పసిమిఛాయతో మెరుస్తున్న చెంపలు..పసుపురంగు చీరలో ఉన్న ఆమెను ఓరకంటితో చూసి 'అచ్చు కరుణాకర్ బొమ్మలా ఉంది' అనుకున్నాడు.

అతని ప్రక్క సీట్లో కూర్చున్న ముసలి దంపతులు నిద్రలోకి జారుకున్నారు. కంపార్ట్‌మెంట్ కాస్త ఖాళీగా ఉండడంతో బెర్త్‌ల్లో నిద్రపోతున్నారు కొందరు.

అతడు కాలక్షేపం కోసం తెచ్చుకున్న తెలుగు వీక్లీని బ్యాగ్‌లో నుండి తీసి చదవడం మొదలుపెట్టాడు.

అంతవరకూ తదేక దీక్షతో పుస్తకం చదువుతున్న ఆమె తలెత్తి విండోలో నుండి కనుమరుగవుతున్న పచ్చని చెట్ల వైపు చూడసాగింది. అతడు రానంతవరకూ రిలాక్స్‌గా ఉన్న ఆమె 'అతడు ఏ స్టేషన్‌లో దిగుతాడో' అనుకుంది.

పుస్తకం చదువుతూనే మధ్యలో ఆమెను గమనించసాగాడు.

ప్రక్క స్టేషన్‌లో ట్రైన్ ఆగడంతో నిద్రలో నుండి ముసలాయన లేచాడు. ఆ వెనుకే వాళ్ళావిడ కూడా లేచింది. తరువాత స్టేషన్ వాళ్ళు దిగవలసింది కావడంతో నిద్రమత్తు వదిలింది ఇద్దరికి.

"బాబూ..నువ్వు ఎక్కడ నుండి వస్తున్నావ్" అడిగాడు ఆ ముసలాయన పరిచయానికి నాందిగా.

"హైదరాబాద్ నుండండీ" బదులిచ్చాడు.

"ఏదైనా వ్యాపారమా..ఉద్యోగమా" ప్రశ్నించాడాయన.

చెప్పాడతడు తనెక్కడ ఉద్యోగం చేస్తున్నది.

ఆమె నొసలు ముడివేసింది. అతను ఉద్యోగం చేస్తున్నది తమ కంపెనీ దగ్గర లోనే. ఆపై వేసిన ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానమిచ్చాడతడు. తన గురించి అడక్కుండానే అన్నీ చెప్పుకున్నాడు ముసలాయన.

చేసేదేమీ లేక వినక తప్పింది కాదు అతనికి. ఆమెకి అతని ముఖం చూసి నవ్వొచ్చింది. వాళ్ళు దిగే స్టేషన్ రావడంతో ముసలిదంపతులు దిగిపోయారు. 'హమ్మయ్య' ఊపిరి పీల్చుకున్నాడతడు.

ఆమె తిరిగి తన పుస్తకం చదవడంలో లీనమయిపోయింది.

పుస్తకాన్ని చదవబుద్ధి కాక మడచి బ్యాగ్‌లో పెట్టేసాడు. అతడికి ఆమెతో మాట్లాడాలనిపించింది. ఇలా ఎంతసేపు దొంగలా ఆమె వైపు తను చూడడం...ఆమె తనని దోషిలా చూడడం..పరిచయం చేసుకుంటే ఇబ్బంది ఉండదు అనుకుని కాస్త ధైర్యాన్ని కూడదీసుకుని "హలో..మిస్" అన్నాడు.

ఆమె రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో- ఈసారి కాస్త గట్టిగా "హలో" అన్నాడు. ఆమె తలెత్తింది.

పరిచయ పూర్వకమైన చిరునవ్వుతో "ఐ యామ్ ప్రదీప్" అన్నాడు.

సడన్‌గా అతను అలా అనడంతో ఆమె వెంటనే బదులివ్వలేదు.

అతడు అదే చిరునవ్వుతో ఆమె వైపు చూస్తుండడంతో

"ఐ యామ్ రూపులమ్మ" అంది. ముఖంలో ఎటువంటి భావం లేకుండా.

అతడు ఆశ్చర్యంగా ముఖం పెట్టి "నేనడిగింది మీ అమ్మమ్మగారు పేరు కాదండి..మీ పేరు?" అన్నాడు చిలిపిగా

ఆమె జేవురించిన ముఖంతో "మిస్టర్..డోంట్ క్రాస్ యువర్ లిమిట్స్" అంది.

"ఓ..సారీ..మీకు ఇంత కోపం వస్తుందనుకోలేదు. మీ పేరు కాస్త మోడర్న్‌గా ఉంటుందనుకున్నాను. అంతే!" అన్నాడు. అతడన్న తీరుకి ఆమె కాస్త శాంతించింది.

"అందరూ మోడర్న్‌గా ఉన్నవేనా పెట్టుకోవాలి. పాత పేర్లు పెట్టుకోకూడదా?" ఎదురు ప్రశ్నించిందామె.

ప్రదీప్‌కేం సమాధానం చెప్పాలో తెలియలేదు. నీళ్ళు నమిలాడు.

అతని పరిస్థితికి మనసులో నవ్వుకుందామె.

"ప్లీజ్ నన్ను అపార్థం చేసుకోకండి. నాకు మనసులో అనుకోవలసింది బయటకు అనేయడం అలవాటు" అన్నాడు.

ఆమె ఊరుకుంది.

రెండు నిమిషాలాగి- "మిస్ రూపులమ్మగారు" పిలిచాడు.

సీరియస్‌గా చూసిందతన్ని. కాస్త తడబడ్డాడు. 'ఆ చూపులో ఎంత పవరుందో' అనుకున్నాడు. "నాకు కాస్త బోర్‌గా ఉంది. మీ దగ్గర వేరే బుక్ ఏదైనా ఉంటే ఇస్తారా?" అడిగాడు.

"సారీ ఇదొక్కటే ఉంది" అని పుస్తకం చదవడంలో లీనమయిపోయింది.

ఆమె చదువుతున్న ఇంగ్లీష్ నవల పేరును చదువుతూ 'ఏదో ఐ.ఎ.యస్.కి ప్రిపేర్ అవుతున్నట్లు ఎంత ఫోజు' అనుకున్నాడు మనసులో కసిగా.

పుస్తకం చదువుతున్న తనని గమనిస్తున్నట్టు అనిపించడంతో 'ఇడియట్..ఎక్కడ దిగుతాడో' అనుకుంది.

ఈసారి ప్రదీప్ చాలా ఇబ్బందిగా ఫీలయ్యాడు. ఆమె ముఖం చూస్తూనే తెలుస్తుంది తనని మనసులో తిట్టుకుంటుందని..అయినా తనేం చేసాడు! మౌనంగా ఉండలేక ఆమెతో మాట్లాడాలనుకున్నాడు. అదేమైనా తప్పా! నేరమా! తోటి ప్రయాణీకులతో మాట్లాడకూడదా!

అమ్మో! ఈ ఆడవాళ్ళు చాలా డేంజర్ వాళ్ళకు వాళ్ళు ఏదో ఊహించుచేసుకుని ఎదుటి వాళ్ళను దోషులు చేసేస్తారు

పది నిమిషాల తరువాత ఆమె ఉన్నట్లుండి పైకి లేచి ఏదో వెతకడం మొదలుపెట్టింది. బెర్త్‌ల క్రింద, బ్యాగ్ లోనూ వెతికింది. అయినా ప్రయోజనం లేకపోవడంతో ముఖం వాడిపోయింది.

ప్రదీప్ చూస్తూ ఊరుకోలేక "ఏమిటి వెతుకుతున్నారు?" అడిగాడు.

"నా బ్రాస్‌లెట్ కనబడటం లేదు. ఎక్కడ జారిపోయిందో!" అంది బేలగా.

"ఇక్కడంతా వెతికారా!" అడిగాడు.

"వెతికానండి.."

"కంపార్ట్‌మెంటంతా వెతుకుదాం రండి" అని లేచాడు. ఇద్దరూ వెతకడం మొదలుపెట్టారు. ఒకరిద్దరు ఏమిటి వెతుకుతున్నారని అడిగారు.

ఆమె టాయ్‌లెట్‌లోకి వెళ్ళింది. తన సీట్లో కూర్చున్నాడు ప్రదీప్.

నీరసంగా కాళ్ళీడ్చుకుంటూ వచ్చిందామె.

"దొరకలేదా" అడిగాడు.

"లేదు" కళ్ళుమూసుకుంది.

"పోతే పోనీయండి..జీవితమే శాశ్వతం కాదు"

అన్నాడు.

అతని ఫిలాసఫీకి ఆమెకు చిర్రెత్తుకొచ్చింది. అయినా బదులివ్వలేదు.

"ఎలాగూ మీరు ఉద్యోగం చేస్తూ ఉండవచ్చు. వచ్చే నెల జీతంతో ఇంకొకటి కొనుక్కుందురులే" అన్నాడు.

"మీరు కాస్త సైలెంట్‌గా ఉంటే సంతోషిస్తాను" పళ్ళ బిగువున నెమ్మదిగా అంది.

"సరే, మీరు కాస్త కళ్ళు తెరిస్తే సంతోషిస్తాను" అన్నాడు.

కళ్ళు తెరిచింది. ఎదురుగా అతని చేతిలో ఉన్న తన బ్రాస్‌లెట్‌ను చూసి "దొరికిందా!" అంది సంతోషంగా.

"అందుకే కదా మీకిస్తున్నాను"

"ఎక్కడ దొరికింది" అడిగింది క్యూరియస్‌గా.

"మీరు అక్కడ వెతుకుతున్నప్పుడు నేను మీ బెర్త్ కింద వెతికాను. అక్కడ ఉంది"

"నేనూ క్రింద వెతికానే" అంది.

"మీరు సరిగా వెతికి ఉండరు. లేకపోతే నాకు ఎలా దొరుకుతుంది" అన్నాడు.

"మెనీ..మెనీ థాంక్సండీ ప్రదీప్‌గారు" వికసిత వదనంతో అంది. ప్రదీప్ పెదవులపై చిరునవ్వు మెదిలింది.

"నేనే మీకు థాంక్స్ చెప్పాలి"

"ఎందుకు" ఆశ్చర్యంగా కనుబొమలెగరేసింది.

"ఇకనుండి నన్ను మనసులో తిట్టుకోకుండా ఉంటారుగా, అందుకని" కాదని బుకాయించకుండా సిగ్గుపడింది.

భోజనం వేళ కావడంతో ప్రదీప్ మీల్స్ ఆర్డర్ ఇవ్వడానికి బాయ్‌ని పిలిచాడు.

ఆమె వద్దని వారించింది. ప్రశ్నార్థకంగా ఉన్న అతని ముఖం చూసి నా దగ్గర ఉందని చెప్పింది.

"మీకొక్కరికే తెచ్చుకుని ఉంటారు" మొహమాట పడ్డాడు ప్రదీప్.

"లేదు..ఎక్కువే తెచ్చాను చూడండి" అంటూ బాక్స్ తెరచింది. అందులో పైన చపాతీలు, కూర క్రింద అన్నం ఉన్నాయి.


"భోజనం టైంలో అన్నం తినడానికి, ఆకలి వేస్తే చపాతీలు తినడానికి. నేను బయట చిరుతిళ్ళు తిననండి" కాస్త సిగ్గుపడుతూ అంది.

ఇద్దరూ తృప్తిగా తిన్నారు.

"చపాతీ, కూర సూపరండి..మంచి విందు ఇచ్చినందుకు థాంక్స్" అన్నాడు.

ఆమె బాక్స్ కడగడానికి సింక్ దగ్గరకు వెళ్ళింది.

ఆమె సీట్ కింద ఏదో ఫొటోలా కనిపించడంతో ప్రదీప్ వంగి తీసాడు.



అది చిరునవ్వుతో ఉన్న అందమైన యువకుని ఫోటో. ఆ ఫోటో చూడగానే అతని కనుబొమలు ముడుచుకున్నాయి. రెండు క్షణాలు ఏవో ఆలోచనల్లోకి వెళ్ళాడు.

ఆమె వచ్చీ రాగానే "ఈ ఫోటో మీదేనా?" అడిగాడు.

ప్రదీప్ చేతిలో ఆ ఫోటో చూడగానే "ఇది మీ దగ్గరకు ఎలా వచ్చింది?" అడిగింది కాస్త కంగారుగా.

"నేనేమైనా మీ బ్యాగ్‌లో నుండి తీసేననుకుంటున్నారా! మీ సీట్ క్రింద పడి ఉంటే తీసాను" అతని కంఠంలో నిష్ఠూరం ధ్వనించింది.

"నేను ఆ ఉద్దేశ్యంతో అనలేదండి" నొచ్చుకున్నట్లుగా అందామె.

బహుశా పుస్తకం లోంచి జారిపడిపోయి ఉంటుంది అనుకుంది.

"ఆ ఫోటోలో వ్యక్తి మీ రిలెటివా!" అడిగాడు క్యాజువల్‌గా.

అవునన్నట్లు తలూపింది. ఆమెలో కాస్త తడబాటును గమనించాడు. అంతకన్నా ఎక్కువ మాట్లాడకపోవడంతో ఆ వ్యక్తి ఈమె బ్రదర్ అయి ఉండడం. అయినా ఫ్యామిలీ మెంబర్ ఫోటో అయితే ఆమే చెపుదును అనుకున్నాడు.

ఆ టాపిక్ నుండి డైవర్ట్ చేయదానికి "ఇంతకీ మీరు ఎక్కడ దిగుతారు?" అడిగింది.

"విజయవాడలో"

"మరి మీరు?" అడిగాడు.

"నేనూ విజయవాడలోనే"

"మీ చుట్టాలింటికా"

"కాదండి. పర్సనల్ వర్క్‌మీద. మా నేటివ్ ప్లేస్ విజయవాడే" అంది నవ్వి.

అతనేవో ఆలోచనల్లోకి వెళ్ళడంతో "ఏమిటండి..అంత దీర్ఘంగా దేని గురించి ఆలోచిస్తున్నారు" అడిగింది చనువుగా.

"ఏమీ లేదండి. పుస్తకం చదవడం అయిపోయిందా?" అడిగాడు.

"ఇంకా ఉంది..మీకు కావాలా" అడిగింది.

"వద్దండి.." అని బెర్త్ కి ఆనుకుని కళ్ళు మూసుకున్నాడు.

'ఏమిటితను సడన్‌గా మూడీగా తయారయ్యాడు' అనుకుంది.

ఆమె తన పుస్తకం చదవసాగింది.

ప్రదీప్ లేచి లిటిల్ హార్ట్స్ పాకెట్స్ తెచ్చి ఆమెకిచ్చాడు.

"వద్దండి..నేను తినను" అంది.

"ఫరవాలేదండి. ఈరోజుకి నా గురించి తినేయండి" అన్నాడు. ఇబ్బందిగానే తీసుకుంది.

"మీరు హైదరాబాద్‌లో ఎప్పటినుండి జాబ్ చేస్తున్నారు" అడిగింది.

"నాలుగేళ్ళు దాటుతుంది" చెప్పాడు.

"మరి మీరు ఏం చేస్తుంటారు?" అడిగాడు ప్రదీప్.

చెప్పింది..తను ఎక్కడ చేస్తున్నది.

"వాట్ సర్‌ప్రైజ్ మీ కంపెనీ మా ఆఫీస్ దగ్గరలోనే" అన్నాడు.

అవునన్నట్లు తలూపింది.

"విజయవాడకి ఇంకో గంటలో వెళ్ళిపోతాం. తరువాత లైఫ్‌లో మళ్ళీ మనం తారసపడకపోవచ్చు" అన్నాడు.

తలూపిందామె.

"మీ హాబీసేంటి?" అడిగాడు.

"నాకు పెద్దగా హాబీస్ లేవండి. ఎక్కువగా బుక్స్ చదువుతాను" అంతే.

"అది చూస్తూనే ఎవరన్నా చెప్పవచ్చు" అన్నాడు నవ్వుతూ.

"మరి మీకున్న హాబీసేంటి?" అడిగింది.


"చాలా ఉన్నాయి. క్రికెట్, టెన్నిస్ చూడడం, మంచి మ్యూజిక్ వినడం, ఇష్టమైన డిషెస్ తినడం, జోక్స్ వినడం..అతను చెప్పుకుపోతున్నాడు.

"ఆగండాగండి. అన్నీ శ్రమలేనివేనా!" అంది నవ్వుతూ.

"ఇవి మాత్రం హాబీస్ కావాండీ..నాకు కాస్త

## అంతా కాలమహిమ!

కరీనా కపూర్ తన బాయ్‌ఫ్రెండ్ షాహిద్ కపూర్‌తో హాట్ హాట్ కిస్సింగ్ సీన్లతో నెట్‌కెక్కి ఆమధ్య తెగ సంచలనం సృష్టించింది. ఆ సంగతినే ఈమధ్య ఓ ఆసామీ కరీనా దగ్గర తాజాగా ప్రస్తావించాడు. అందుకు కరీనా- 'మీరు నా కిస్సింగ్ సీన్ల గురించే చెప్పుకుంటున్నారు. ఈరోజుల్లో డేటింగ్ అనేది కూడా ఎంతో సాధారణమైపోయింది. నాకు ఎంతోమంది తారల డేటింగ్ సంగతులు తెలుసు. వాటి గురించి అడగరేం?' అంటూ ఎదురు ప్రశ్నించిందిట. ఫ్చ్! కాలం తెచ్చే మార్పుల్లో ఇదీ ఒకటే అనుకుందాం.



బద్ధకం ఎక్కువ. అందుకే నేను ఏం చేయను. ఎదుటి వారి టాలెంట్‌ను మెచ్చుకుంటాను" అన్నాడు సిన్సియర్‌గా.

ఆమె ఫక్కున నవ్వింది.

"ఆహా..ఏమి ఆ దరహాస సుమాలు..పారిజాతాలా!" అన్నాడు.

చిత్రంగా ఆమెకు కోపం రాలేదు. అతని భావుకత్వానికి నవ్వింది.

"మీరు బాగా ప్రయత్నిస్తే రచయిత అవుతారు" అంది.

"నాలాంటి బద్ధకస్తుడు రచయిత అవ్వడం ఇంపాసిబుల్" అన్నాడు.

ఆమె తన లగేజ్ సర్దుకోవడం మొదలుపెట్టింది. స్టేషన్ రావడానికి పావుగంట టైం ఉండడంతో.

హఠాత్తుగా అతడికి ఒక ఆలోచన రావడంతో వెంటనే జేబులోనుండి ఒక పేపరు తీసి ఏదో రాయడం మొదలుపెట్టాడు. అతను రాయడం ముగిసాక "కాస్త నా లగేజ్ చూడండి..ఇప్పుడే వస్తాను" అంటూ లేచింది.

ఆమె వెళ్ళగానే బెర్త్‌పైనున్న హ్యాండ్‌బ్యాగ్ తన చేతిలోకి తీసుకున్నాడు.

విజయవాడ జంక్షన్‌లో ట్రైన్ ఆగగానే ఇద్దరూ తమ సీట్లలోంచి లేచి డోర్ దగ్గరకు వచ్చారు. ముందుగా ప్రదీప్ దిగి ఆమె లగేజి అందుకున్నాడు. ఆమె దిగి తన లగేజి తీసుకుని 'బై' చెప్పి వెళ్ళిపోయింది.

* * *

ఇంటి ముందు ఆటో దిగి ఆటో ఫేర్ ఇవ్వడానికని హ్యాండ్ బ్యాగ్ తెరచిందామె. బ్యాగ్ మధ్యలో ఏదో పేపర్ కనిపించింది. అనుమానంగా పైకి తీసి చూసింది. ఆటో డ్రైవర్‌కి డబ్బులిచ్చేసి ఆ పేపర్‌ని చదువుతూ ఇంటి గుమ్మంవైపు అడుగులేసింది.

కూతురిని చూడగానే శ్యామలమ్మ సంతోషవదనంతో ఎదురొచ్చింది.

"ఇప్పటికి దొరికిందా నీకు సెలవు..పోనీలే ఇప్పటికైనా వచ్చావు" అంటూ లోపలికి తీసుకువెళ్ళింది.

తల్లికి బదులివ్వకుండానే తన గదిలోనికి వెళ్ళి తలుపేసుకుని ఆ లెటర్‌ని మళ్ళీ చదవసాగింది. పూర్తయిన మరుక్షణం నిస్త్రాణంగా బెడ్‌పై వాలిపోయింది.

గది తలుపు తడుతూ "రూపా..రూపా" పిలవసాగింది శ్యామలమ్మ. ఆమె నీరసంగా లేచి తలుపుతీసింది.

"ఏమిటి వచ్చిన వెంటనే గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నావ్.. ముందు స్నానం చెయ్ ఏదైనా తిందువుగాని. నీరసం తగ్గుతుంది" అంది తల్లి. అయిష్టంగానే బాత్‌రూమ్‌లోనికి దూరింది రూప.

స్నానం చేసి భోజనం చేసాక కాస్త తెరిపిపడింది. కానీ మనసు నిండా ఒకటే ఆలోచనలు.

ఈలోగా తండ్రి వచ్చాడు. కాసేపు పిచ్చాపాటి మాట్లాడుకున్నాక అసలు విషయంలోకి వచ్చారు తల్లిదండ్రులు. ఆ విషయం రేపు మాట్లాడుకుందాం కాస్త తలనొప్పిగా ఉందంటూ తన గదిలోనికి వెళ్ళిపోయింది రూప. శ్యామలమ్మకు కూతురి ప్రవర్తన వింతగా తోచింది. తన మనసులో కలిగిన సందేహాన్ని భర్తతో చెప్పింది. ఆయన తలూపి మౌనంగా ఉండిపోయారు.

ఆ రాత్రంతా ఆలోచనలతోనే గడిపింది రూప. ఒక నిర్ణయానికి వచ్చాక ఆమె మనసు తేలికపడుతూ నిద్రలోకి జారుకుంది.

మర్నాడు అడిగాడు కూతురిని.."రూపా నీకు మొన్న పంపిన ఫోటోలోని అబ్బాయి నచ్చాడా!" అడిగింది శ్యామలమ్మ. వెంటనే సమాధానం రాకపోవడంతో.."వాళ్ళు మన సంబంధం చేసుకోవాలని ఇష్టంగా ఉన్నారు. అబ్బాయిది మంచి జాబ్. నీకు ఈడూ, జోడూ..చాలా మంచి సంబంధం" తండ్రి అన్నాడు.

"నీ సమాధానం కోసమే ఆగాం. మిగతావన్నీ నచ్చినట్లే" అంది తల్లి.

రెండు క్షణాలయ్యాక "నాన్నగారూ..నాకు ఈ సంబంధం నచ్చలేదు. నా ఫ్రెండ్‌కు ఇతని గురించి తెలుసట. ఇతనికి లేని దురలవాట్లు లేవట. ఆమె అన్నీ చెప్పింది. అందుకే ఈ సంబంధం కాన్సిల్ చేయండి" అంది. ముందుగా ఆ మాటలు విని హతాశులై కాసేపటికి తేరుకున్నారు ఆమె తల్లిదండ్రులు.

"అలాంటివాడయితే అసలు వద్దు. ఇంకా మన అదృష్టం బాగుండి మీ ఫ్రెండ్ ద్వారా తెలిసింది. ఇంతకన్నా మంచి సంబంధాలు చాలా ఉంటాయి" అని సర్దుపుచ్చుకుంది తల్లి.

తన మనసులోని దిగులు తొలగిపోవడంతో సంతోషంగా తల్లి ఒడిలోకి తల వాల్చింది రూప. ఆ క్షణాన ఆమెకు ప్రదీప్ గుర్తుకు వచ్చాడు. అతను రాసి హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచిన ఉత్తరం గుర్తుకు వచ్చింది. దాని సారాంశం...

'మిస్ రూపులమ్మగారు! మీకు లెటర్ రాసానని తప్పుగా భావించకుండా మొత్తం చదవండి. ఒక ఫ్రెండ్‌లా శ్రేయోభిలాషిలా భావించి మీకు ఈ లెటర్ రాసాను. మీ పుస్తకంలో ఫోటోలో ఉన్న వ్యక్తి మీ బ్రదరో, రిలేటివో అయితే సమస్య లేదుగానీ ఒకవేళ మీ

## ఇమేజ్ కోసం!

**టీ**వీ యాంకరింగ్ నుంచి హీరోలైన వాళ్లలో శివాజీని ప్రముఖంగా చెప్పుకోవచ్చు. అలాగే మధుశాలిని కూడా యాంకరింగులు చేస్తూ సినిమాల్లోకి వచ్చింది. అయితే ఆమెకి ఇంతదాకా సరైన బ్రేక్ రాలేదు. తాజాగా శివాజి హీరోగా నటిస్తున్న 'స్టేట్‌రౌడీ' సినిమాలో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో మధుశాలిని తన అందచందాల ప్రదర్శన కాస్త జోరుగానే చేసిందని టాలీవుడ్ జనాలు చెప్పుకుంటున్నారు. ఈ గ్లామర్ ప్రదర్శనతో అయినా ఆమె కలిసొచ్చి స్టార్ ఇమేజ్ వస్తుందేమో!



కాబోయే జీవిత భాగస్వామి అయినట్లైతే మీరు రిస్క్‌లో పడుతున్నట్లే. ఎందుకంటే అతడికి లేని దురలవాట్లు లేవు. ముఖ్యంగా అతడికి సంబంధించి ఒక భయంకరమైన నిజం దాచిపెట్టి పెళ్ళి చేయాలని చూస్తున్నారు. ఇది నిజం! మా అమ్మా, నాన్నగార్లపై ప్రమాణం చేసి చెప్తున్నాను. మీ జీవితం నాశనం కాకూడదని భావించి మీకు తెలియపరుస్తున్నాను. ఇక ఉంటాను..బై..బెస్టాఫ్ లక్..ప్రదీప్'

ఉత్తరం చూసాకే ఆమె మనసు మార్చుకుంది. అందుకే తన తల్లి, తండ్రి అభిప్రాయం చెప్పమన్నప్పుడు ఆ రాత్రంతా ఆలోచించింది.

ప్రదీప్ రాసిన విషయాలు కరెక్టా కాదా అని చాలా సార్లు అనుకుంది. ట్రైన్‌లో అతని ప్రవర్తన గుర్తుకు వచ్చి అతను రాసింది నిజమే అవ్వొచ్చనిపించింది. అతను అబద్ధాలాడే మనిషిలా లేడు. కాకపోతే కలుపుగోలు స్వభావం వల్ల ఎక్కువగా మాట్లాడతాడు. ముందుగా అతన్ని చూసి చాలా అల్లరివాడనుకుంది. తర్వాత మర్యాదగానే ప్రవర్తించాడు తన దగ్గర.

ఫోటోలో ఉన్న వ్యక్తి అందం చూసి తను మంచివాడని ఊహించుకోలేదూ...కానీ అతడు ఎలాంటివాడో..!

అందుకే మనిషి రూపం చూసి ఒక అభిప్రాయానికి రాకూడదంటారు.

ఏదైతేనేం తను ఒక గండం నుండి బయటపడింది. ఆ రాత్రి ప్రశాంతంగా పడుకుంది రూప.

రెండు నెలల అనంతరం..తన ఫ్రెండ్ స్వాతి ద్వారా ఒక విషయం తెలిసింది రూపకు.

స్వాతి కజిన్ అయిన శాంతికి ఒక సంబంధం వచ్చింది. వరుని అందచందాలు, ఆర్థిక హోదా నచ్చి తాంబూలాలు కూడా పుచ్చుకున్నారు. ముహూర్తాలు కూడా పెట్టుకుందాం అనుకునే లోపు శాంతి అన్నయ్యకు పెళ్ళికొడుకు గురించి ఎవరో చెప్పారు. అతడికి ఎయిడ్స్ ఉందని! నిజానిజాలు తెల్సుకొనేందుకు పెళ్ళికొడుకు వారిని సంప్రదించి పెళ్ళికొడుకుని బ్లడ్ టెస్ట్‌లు చేయించుకోవాల్సిందిగా కోరడం, కానీ అందుకు వారు ససేమిరా ఒప్పుకోకపోవడంతో అది నిజమని భావించి పెళ్ళికూతురు తరఫువారు ఆ సంబంధం కాన్సిల్ చేసుకున్నారు.

శాంతికి మిస్ అయిన ఆ పెళ్ళికొడుకే రూప మిస్ చేసుకున్న పెళ్ళికొడుకు కూడా!

ఆ విషయం తెలిసాక రూప మనసు చాలా తేలికపడింది. ఎందుకంటే అప్పటివరకు అంతగా పరిచయం లేని ప్రదీప్ ఉత్తరం ద్వారా తను నిర్ణయం తీసుకుంది కాబోయే వరుని విషయంలో. అది నిజమా కాదా అని మనసులో సందేహం ఏ మూలో కొట్టుమిట్టాడేది.


తను అనవసరంగా ప్రదీప్‌ని అనుమానించింది. అతను చెప్పింది నిజమే! తన కోసం భగవంతుడు పంపినట్లు వచ్చాడు ప్రదీప్. అతనే తనకు ట్రైన్‌లో కలవకపోతే తన భవిష్యత్ ఏమయ్యేదో! అతనికి తాను చాలా ఋణపడి ఉంది.

ఈమధ్యనే పేపర్‌లో తనొక ఆర్టికల్ చదివింది. అది ఎయిడ్స్ బాధితుల గురించి. చాలామంది ఎయిడ్స్ వ్యాధి ఉన్న యువకులు తమకు ఉన్న వ్యాధిని దాచి పెట్టి అమాయకమైన యువతులను పెళ్ళాడి వాళ్ళ నిండు జీవితాన్ని బలి చేస్తున్నారు. తమ తొందరపాటుతో తమ జీవితంతోపాటు మరొక జీవితాన్ని కూడా నాశనం చేస్తున్నారు. కొందరికైతే తమకు ఎయిడ్స్ ఉందన్న విషయం కూడా తెలియకుండా ఉండి మరొకరిని పెళ్ళాడి వారి జీవితాన్ని బలి తీసుకుంటున్నారు. అలాంటివారి గురించి పేపర్లో చదివి రూప ఫీలయ్యింది కూడా.

అలాంటి సంఘటన తన జీవితంలో జరగకుండా ఆ ప్రదీప్ కాపాడాడు. అతడికి తాను కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఎలా అని కాసేపు ఆలోచించి అతడు ట్రైన్‌లో అతని ఆఫీస్ అడ్రస్ చెప్పడం గుర్తుకు వచ్చింది. ఆ మర్నాడే తన ఫ్రెండ్ స్వాతిని వెంటబెట్టుకుని ప్రదీప్ ఆఫీసుకు వెళ్ళి థాంక్స్ చెప్పుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంది. ఆ ఫీలింగ్ కలిగాక ఆ రాత్రి ఎంతో తృప్తిగా పడుకుంది రూప.

## డబ్బెవరికి చేదు?

**టా**లీవుడ్ నుంచే స్టార్‌గా క్రేజ్ సంపాదించుకున్న ఇలియానా అదే టాలీవుడ్‌కి గుడ్‌బై చెప్పేయబోతోంది అనే టాక్ వచ్చిన నేపథ్యంలో ఇలియానా ఓ కొత్త తెలుగు సినిమా (తరుణ్ హీరో) చేయడానికి ఒప్పుకోవడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అయితే ఆమె ఈ సినిమాని ఒప్పుకోవడంలోని అసలు రహస్యం ఏంటో తెలుసా? ఈ చిత్రానికి గాను ఇలియానాకి దాదాపు కోటి రూపాయల వరకూ (రెమ్యునరేషన్ ప్లస్ ఇతర ఖర్చులూ కలిపిట) ముడుతోందిట. అందుకనే.. ఎందుకు కోటి రూపాయలు వదలాలని ఈ సినిమాని ఓకే చేసింది ఇలియానా. ధనం మూలమిదం జగత్ అని ఊరికే అనలేదు మరి!




రెండు రోజుల ముందు జరిగిన సంఘటనలు రూప మదిలో మెదిలాయి. తల్లి దగ్గర నుండి ఫోన్ వచ్చిందామెకు. హైదరాబాద్ నుండి ఒక మంచి సంబంధం వచ్చిందని. అబ్బాయి మంచి జాబ్‌లో ఉన్నాడని, అందంగా ఉన్నాడని ఇంకా చాలా విషయాలు తల్లి మాట్లాడింది.

రూపకు అప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు. ఆమె వయసు ఇరవై నాలుగేళ్ళు. కానీ ఇంకా ఊరుకుంటే మంచి సంబంధాలు మిస్ అవుతాయి. ఎప్పటికైనా చేసుకోవాల్సిందే కదా! అందుకే తల్లి వరుని ఫోటో పోస్ట్‌లో పంపుతానంటే ఊరుకుంది.

ఫోటోలో ఉన్న యువకుడ్ని చూడగానే ఆమెకు నచ్చాడు. చాలా హ్యాండ్‌సమ్‌గా ఉన్న ఆ వ్యక్తిని చూసి పెళ్ళికి టిక్ పెట్టాలనుకుంది. అందుకే ముందు రోజు తల్లి ఫోన్ చేసి విజయవాడ రమ్మంటే వచ్చింది. తల్లి తన అభిప్రాయం అడిగితే ఒకే చెప్దామనుకుంది కూడా. ప్రదీప్ రాసిన